ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 29, డిసెంబరు 2024

8 పేజీలు



పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే.శివారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక గంధమనేని శివయ్య భవన్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని విద్యార్థి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే.శివారెడ్డి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, వైయస్సార్ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షులు అజయ్, మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆశ, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి మన్సూర్, జిజెఎస్ రాష్ట్ర నాయకులు మహేంద్ర నాయక్, నాల్స జాతీయ అధ్యక్షులు సుందర్ రాజు, బీసీ స్టూడెంట్ విభాగం నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2,100 కోట్లు, వసతి దీవెన రూ.1,480 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేటవని, గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదలై మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యను అభ్యసిస్తున్నారు. దానిలో ఒక క్వాటర్ ఫీజులు రూ.708 కోట్లు విడుదల చేశారు. మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు రూ.2,100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇవ్వగలం పాదయాత్రలో మీ అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడినా ఇంతవరకు జీవో నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని మండిపడ్డారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి

2లో

ఒక రోజు ముందే పెన్షన్లు

- డిసెంబర్ 31న పెన్షన్ల పంపిణీ
- జిల్లాలో 2,63,995 మంది లబ్దిదారులు
- 112.59 కోట్లు రూపాయలు పంపిణీకి ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన చెల్లింపులు జనవరి 1 వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీన మంగళవారం ఉదయం 6.00 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని లబ్ధిదారులకు జనవరి 2వ తేదీన

2లో

గ్రామాభివృద్ధిలో రెవెన్యూ సదస్సులది కీలకపాత్ర

- జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 1041 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శనివారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, తమకు ఏమైనా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో పాల్గొని అర్జీలు ఇవ్వాలని, అన్నారు. బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా శనివారం 39 గ్రామల్లో సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సచివాలయ మరియు సంబందిత అధికారులు పాల్గొని విజయ వంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 13803 అర్జీలు అందాయని నేడు రెవెన్యూ సదస్సుల ద్వారా 1041 అర్జీలు వచ్చాయని అందులో హౌస్ సైట్స్

2లో

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

- అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు
- అలహాబాద్ కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం
- డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామల రావు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 జనవరి 10 నుండి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కొరకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఈవో జె.శ్యామల రావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఇవి.వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తాం. (ఆన్‌లైన్ దర్శన టికెట్ల వివరాలు) 1.40 లక్షల రూ.300/- ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను డిసెంబరు 24న ఆన్‌లైన్‌లో విడుదల చేశాం. శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు మరియు గదుల కోటాను డిసెంబరు 23న ఆన్‌లైన్‌లో విడుదల చేశాం.ఈ టికెట్లను పొందిన భక్తులకు మహాలఘు దర్శనం ఉంటుంది.(దాతలకు దర్శనం, బస) ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తాము.సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతా రోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్

2లో

ఫీజు రియింబర్స్‌మెంట్

(మొదటి పేజీ తరువాయి) దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి చలో సీఎం కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రనాయక్, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు హరినాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సూర్య రెడ్డి, ఏఐవైఎఫ్ నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాల సుబ్రమణ్యం, విష్ణు, హరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందే పెన్షన్లు

(మొదటి పేజీ తరువాయి) వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మంగళవారం జనవరి నెల పెన్షన్ల పంపిణీ పై కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో జనవరి నెలలో 2,63,995 మంది పింఛన్ దారులకు సుమారు 112.59 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదిన పెన్షన్ల పంపిణీ చేపట్టాలని, అదే రోజు 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా డిసెంబర్ 31 న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని పలువురు పెన్షన్ లబ్ధిదారులు ఒక రోజు ముందుగానే ఫించన్ ఇస్తున్నందుకు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పింఛన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయబడుతుందన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మెరుగైన విద్యుత్ వసతులు కల్పిస్తాం

- తిరుపతి ఎలక్ట్రికల్ ఎస్ఇ సురేంద్రనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు సబ్‌స్టేషన్ పరిధిలోని మండల రైతులతో రైతు సమస్యలు పరిష్కార కార్యక్రమంలో తిరుపతి ఎలక్ట్రికల్ ఎస్ఇ సురేంద్రనాయుడు పాల్గొన్నారు. ఏర్పేడు సబ్‌స్టేషన్ పరిధిలోని మండల రైతులతో రైతు సమస్యలు తెలుసుకునేందుకు తిరుపతి ఎలక్ట్రికల్ ఎస్ఇ సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు వచ్చి తమ తమ సమస్యలను ఎస్ఇ దృష్టికి తెలియజేశారు. వారి వారి సమస్యలను సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి ఎలక్ట్రికల్ ఎస్ఇ సురేంద్రనాయుడు రైతులకు ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ ముందుంటుందన్నారు. రైతులు వారి వారి సమస్యలను దగ్గరలోని ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ నందు తెలియజేస్తే, సంబంధిత అధికారులు సిబ్బంది వారి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తమ డిపార్టుమెంట్ ముందుంటుందని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని, రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి సుబ్రహ్మణ్యం, ఏఏఓ నాగేశ్వరరావు, ఏఈ వాసుదేవయ్య, విద్యుత్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) చేసుకోవచ్చు. (ఆఫ్‌లైన్‌లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల వివరాలు)తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తాం. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తాం.తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తాం.(తిరుపతి, తిరుమలలో కౌంటర్లు)భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తాం.కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నాం.సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి.గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాల్సి ఉంటుంది.(భక్తులకు విజ్ఞప్తి)దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. భక్తులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరడమైనది.చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది.(శ్రీవారి ఆలయం)అదేవిధంగా జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది.జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తాం.(అధ్యయనోత్సవాలు)తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.(భక్తులకు అందుబాటులో టీటీడీ డైరీలు, క్యాలెండర్లు) 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితోపాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా క్యాలెండర్లు, డైరీలు బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించాం.(జనవరి 13వ తేదీ కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం)హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తాం.ప్రయాగ్‌రాజ్‌లోని భజరంగ దాస్ రోడ్డు, వాసుకీ ఆలయం ప్రక్కనే గల సెక్టారు 6 నందు శ్రీవారి ఆలయంను ఏర్పాటు చేస్తున్నాం.ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తాం. ప్రతిరోజు ఈ నమూనా ఆలయంలో తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు సేవలు నిర్వహిస్తాం.ఈ సందర్భంగా జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో శ్రీవారి కల్యాణాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.(నవంబరు నెలలో నమోదైన దర్శనం వివరాలు) శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.35 లక్షలు.(హుండీ) హుండీ కానుకలు రూ.111.30 కోట్లు. (లడ్డూలు) విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 97.01 లక్షలు.(అన్నప్రసాదం) అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల సంఖ్య 19.74 లక్షలు. (కల్యాణకట్ట) తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 7.31 లక్షలు.ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో గౌతమి, సివిఎస్వో శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకట్వేర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల ఆడిటోరియం నందు శనివారం సాయంత్రం 4 గంటలకు యాంటి ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, అపోలో ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ చిత్తూరు సైక్రియార్టి ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా. టి.పి. సుధాకర్, తిరుపతి జిల్లా రిటైర్డ్ జడ్జ్ అచ్యుత పార్థసారధి. రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, ఎస్. పి.ఎం.సి డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషా కళావత్, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.మాధవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధారాణి, డా. ఉమమహేశ్వరి, తిరుపతి వెస్టు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. అనిల్ కుమార్ సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులను ఉద్దేశించి, ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహణ లేకపోవడం వల్ల విద్యార్థులు తెలియకుండానే దాని వల్ల చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ర్యాగింగ్ చేయడం ర్యాగింగ్ ను ప్రొత్సహించడం లేదా ర్యాగింగ్ ఘటనలో పాల్గొనడం వలన మరియు ర్యాగింగ్ వలన సున్నిత మనసు కలిగిన విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటారని దీని ద్వారా ర్యాగింగ్ చేసిన వారికి శిక్షలు వుంటాయని తెలిపారు. తిరుపతి జిల్లా రిటైర్డ్ జడ్జ్ అచ్యుత పార్థసారధి గారు మాట్లాడుతూ.... ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే భవిష్యత్తులో తీవ్రపరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని, అంతేకాకుండా ర్యాగింగ్ గురికాబడిన యాంటి ర్యాగింగ్ టోల్ ఫ్రీ నెంబర్ : 1800 180 5522కు ఫోన్ చేయవచ్చునని చెప్పారు. విద్యార్థులు ర్యాగింగ్ చట్టం క్రింద కేసు నమోదైన విద్యార్థుల భవిష్యత్తులో ఎటువంటి ఉద్యోగానికి అర్హులు కాలేరని తెలిపారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థులపై నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు అవుతాయని, ఎవరైన ర్యాగింగ్ పాల్పడితే ముందుగా కళాశాల యాజమాన్యానికి ర్యాగింగ్ కమిటికి, పోలీసులకు పిర్యాదు చేయాలని సూచించారు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎం.వి. అనిల్ కుమార్ మాట్లాడుతూ... ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ర్యాగింగ్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి మరియు క్యాంపస్లో లో సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం విద్యార్థుల యొక్క బాధ్యతని గుర్తుచేసారు. ఎటువంటి ఆపద జరిగిన మరియు ర్యాగింగ్ జరిగిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 112 నెంబర్లకు ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలని తెలిపారు. అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ రీసెర్చ్ చిత్తూరు సైక్రియార్టి ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా. టి.పి.సుధాకర్ మాట్లాడుతూ... ర్యాగింగ్ వలన విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా వుంటాయని తద్వారా విద్యార్థులు ఆత్మహత్యయత్నం చేసుకుంటరని, దీనివల్ల ఇరువురు విద్యార్థులు ఇబ్బందుల్లో పడుతారని వీలైనంత వరకు ర్యాగింగ్ కు దూరంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ... ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ర్యాగింగ్ వల్ల జరిగే నష్టాల గురించి మరియు క్యాంపస్లో సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం విద్యార్థుల యొక్క బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వివిధ విభాగాధిపతులు, స్విమ్స్, ఎస్.వి.మెడికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

టీటీడీకి రూ.5 లక్షల సేంద్రియ ఎరువులు విరాళం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతికి చెందిన క్రియాజన్ అగ్రీ అండ్ బయోటెక్ కంపెనీ వారు టీటీడీ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న అటవీ మరియు ఉద్యానవన సంరక్షణ కొరకు రూ.5 లక్షల విలువ గల 20 టన్నుల సేంద్రియ ఎరువులు విరాళంగా అందించింది. సేంద్రియ ఎరువులను ఉప అటవీ సంరక్షణ అధికారి శ్రీనివాస్‌కు తిరుపతిలోని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య చేతుల మీదుగా తిరుపతి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మనోహర్ బాబు, అగ్రికల్చరల్ ఆఫీసర్ ప్రపూర్ణ, కంపెనీ సిబ్బంది జనరల్ మేనేజర్ శ్రీనివాస్ అందజేశారు.

రెవెన్యూ సదస్సులది కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి) పై -131, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -132, మీ సేవా గ్రీవెన్స్ (రెవెన్యూ) పై -13, క్యాస్ట్ వెరిఫికేషన్ -1, ఫామ్ 22ఏ పై -324, రీ సర్వే పై -47, ల్యాండ్ గ్రాబింగ్ పై -1,ఆర్ఓఆర్ పై -248, ఇతర విషయాలకు సంబంధించి 138 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 114 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

శివ శంకర్‌ను కలిసిన జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యవర్గం

విశాలాంధ్ర-తిరుపతి: మంగళగిరి లోని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్‌ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు అళహరి సుధాకర్, అధ్యక్షులు తోకల అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వై.చంద్ర మోహన్, తోట రమేష్, శ్రీరామ్ మల్లికార్జున, రామశంకర్, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, పసుపులేటి శ్రీనివాస్, సి.హెచ్ నరసింహ రాజు సి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్‌కు అండగా ఉంటానని తెలియజేశారు.

డాంగేకు బొజ్జల బృందమ్మ పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ మాజీ అధ్యక్షులు అద్దంకి డాంగేను శనివారం స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పరామర్శించారు. డాంగే సతీమణి పద్మావతి ఇటీవల అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న బొజ్జల బృందమ్మ నేరుగా అద్దంకి డాంగే ఇంటికి వచ్చారు. పద్మావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పద్మావతి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బొజ్జల బృందమ్మ కోరుకున్నారు. డాంగే, ఆయన కుమారుడు కిట్టును ఓదార్చారు. డాంగే కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

వంకను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-పెనుమూరు: పెనుమూరు మండలంలోచెర్లోపల్లిగ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ కార్యకర్త ఇరిగేషన్ వంకను దారిని పూడ్చి వేయడంతో గ్రామస్తులకు పొలాలకు పోవడానికి పశువులు పోవడానికి దారి లేకుండా పూడ్చివేయడంతో గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులను తాసిల్దారును సంప్రదించగా తాసిల్దారు వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేసి వంకన సర్వే చేసి జెసిబి ని బట్టి ఈరోజు ఉదయం మట్టిని ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీసులు ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు దగ్గరుండి వంకను ఆక్రమించినటువంటి దారిని తీసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మనోహర్. ఇరిగేషన్ భరత్ రెడ్డి. రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొనడం జరిగిందన్నారు.

సర్వీస్ ప్రొవైడర్స్ కు అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పురపాలక కార్యాలయం నందు సర్వీస్ ప్రొవైడర్స్‌కు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్ర, పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి ఇంటిలో వివిధ రకాల అవసరాలను అందుబాటులో ఉంచేందుకు మెప్మా ప్రభుత్వము ద్వారా బ్యూటీషియన్ మెన్ /ఉమెన్, ఎలక్ట్రిషియన్, కంప్యూటర్, ప్లంబర్, ఏసీ మెకానిక్, రిఫ్రీజిరేటర్స్, వాటర్ ప్యూరిఫికేషన్, గీజర్, వాషింగ్ మిషన్, టి.వి మెకానిక్ రిపేర్లు చేసేవారికి ఎన్.ఎస్.డి.ఎస్ ద్వారా శిక్షణ ఇప్పించి వారికి సర్టిఫికెట్ ఇప్పించి, ఆన్ బోర్డు చేయించి సర్వీసు ప్రొవైడర్స్ కు పని కల్పిస్తామన్నారు. ఆసక్తి గల సర్వీస్ ప్రొవైడర్స్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జెరాక్స్‌లు తీసుకొని మెప్మా కార్యాలయం నందు సమర్పించి మీ పేరు నమోదు చేసుకోవలయును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటి మిషన్ మేనేజర్ పెంచలయ్య, ప్రమీల, చందన, లత పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ కండ్రిగ లో మోటార్ సైకిల్ పై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మహిళ మెడలో బంగారు సరుడు చోరీ చేసి తీసుకెళ్లిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. తడ పోలీసుల సమాచారం మేరకు తడ బోడిలింగాల పాడు నిప్పొ క్వాట్రస్ ఎదురుగా బీడీ బంకు నడుపుతున్న చీకోటి లక్ష్మి అనే మహిళ షాపు కు సుమారు 25 సంవత్సరముల కలిగిన యువకుడు వచ్చి నీటి బాటల్ కావాలని అడగడం తో షాపు లోకి వెళ్తున్న లక్ష్మి మెడలోని సుమారు 3 సవర్ల బంగారు తాలి సరడును చోరీ చేసుకుని వెళ్లాడని తడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందడంతో కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కొండపనాయుడు పేర్కొన్నారు.

పేచిరాజ్ ను పరామర్శించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: అక్రమంగా కేసులు బనాయించి రిమాండ్‌కు పంపిన వైఎస్ఆర్సిపి వెంకటగిరి టౌన్ యువజన నాయకుడు తంగ పేచిరాజును నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంకు వెళ్లి కలిసి పరామర్శించారు.

ఎంపీడీవోపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబు పై దాడి చేయడాన్ని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు, దళిత హక్కుల పోరాట సమితి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. దామోదరం, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి టి.సి. మహేష్, చిత్తూరు నియోజకవర్గ డిహెచ్‌పిఎస్ నాయకులు దాసరి చంద్ర, పి.రఘులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి కావస్తున్న దళితులపై, గిరిజనులపై, ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. మండల స్థాయి అధికారి పైనే, దాడులు జరుగుతుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను సూటిగా ప్రశ్నించారు. విధులు నిర్వహిస్తున్న దళిత ఎంపీడీవో పై ఎంపీడీవోను దాడి చేయడానికి తలుపులు మూసి బిగించి అతనిపై అమానుషంగా దాడి చేయడం చాలా దుర్మార్గపు చర్యని తీవ్రంగా విమర్శించారు. కార్యాలయం తాళాలు ఇవ్వలేదని సాకుతో వైఎస్ఆర్సిపి కి సంబంధించిన నాయకులు స్పృహ తప్పే విధంగా కొట్టడం సరికాదన్నారు. ఏదైనా తప్పు చేసి ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి తప్ప ఇలాంటి చర్యలకు పాల్పడడం శోచనీయ మన్నారు. దళిత ఎంపీడీవో పై దాడి చేసిన నిందితులు ఎంతటీ వాడైనా, ఎంతటి రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తి అయిన, వారిని అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే చిత్తూరు జిల్లా డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ పిల్లలకు జనన ధృవీకరణ పత్రం ఆధార్ కార్డులు జారీ చేయాలి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం అంగన్వాడి టీచర్ల ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు రెడ్డప్ప ఎంపీడీవో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద పాల్గొన్నారు ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారము అంగన్వాడి పిల్లలందరికీ జనన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డులు జారీ చేసేందుకు అంగన్వాడీ టీచర్లు గ్రామ మహిళ సంరక్షణ పోలీసులు సంయుక్తంగా కలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అందరు అంగన్వాడీ పిల్లలకు ఆధార్ కార్డులు మరియు జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు ఈ మేరకు జిల్లా అధికారులు ఆదేశించారని, పెద్దపంజాణి మండలం లో అందరూ అంగన్వాడీ పిల్లలకు ఆధార్ కార్డులు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు

ఆరోగ్య ఉపకేంద్రంలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని ఆల్లమడుగు లోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా గణాంకాల అధికారి జార్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఆన్లైన్ లో సమాచారం ను ఫీల్డ్ పరిధిలో అందుతున్న సేవలని పరిశీలించారు.మైనర్ బాలికల ఆరోగ్యం,గర్భిణీ స్త్రీల కు పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తుండడం పరిశీలించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న సేవలు గ్రామీణ ప్రజానీకానికి అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణా రెడ్డి,మోహన్ మురళి,పద్మ,గజేంద్ర, రేవతి,వసంతి తదితరులు పాల్గొన్నారు.

450 మొబైల్ ఫోన్లు రికవరీ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో చోరీకి గురైన 450 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. చాట్ బాట్ ద్వారా 90 లక్షల విలువచేసే 450 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వివరించారు. జిల్లాలో పది దశల్లో సుమారు 6.51 కోట్ల విలువచేసే 3085 ఫోన్లను రికవరీ చేసినట్లు చెప్పారు. మదనపల్లెలో పోగొట్టుకున్న ఫోన్ బాధితులు ఫిర్యాదును సి ఈ ఐ ఆర్ ద్వారా చాట్ బాట్ టీం స్వీకరించిందని అందులోనే సమాచారం ఆధారంగా ఆ ఫోన్ దుబాయ్ దేశంలో ఉండగా అక్కడి నుంచి తెప్పించి బాధితునికి అందేసినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాలైన కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర ల నుంచి కూడా చోరీకి గురైన ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పి చెప్పారు.

గాలివీడు ఎంపీడీవో దాడిపై నల్ల బ్యాడ్జిలతో నిరసన

విశాలాంధ్ర పెద్దపంజాణి : అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పైన జరిగిన దాడికి నిరసనగా శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పెద్ద పంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ, ఈవో ఆర్ డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది నల్ల బాడ్జీలు ధరించి నిరసన చేశారు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంచాయతీరాజ్ ఉద్యోగస్తులకు మనోధైర్యాన్ని కలిగిస్తూ సత్వరమే స్పందించిన గౌరవ ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యం పూజలు అందుకుంటున్న వైష్ణవి మాత

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన వైష్ణవియమాతకు శనివారం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు అధిక సంఖ్య లో వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ప్రధాన అర్చకులు వినోద్‌కుమార్‌శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీగంధం తరలిస్తున్న ముఠా అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తూరు నుంచి శ్రీగంధం తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు డీఎఫ్ఓ భరణి తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి బస్సుల్లో శ్రీ గ్రంధాన్ని బ్యాగుల్లో తీసుకొస్తున్నట్లు సమాచారం రావడంతో చిత్తూర్ ప్రాంతాల్లో గట్టి నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బస్సులో నుంచి బ్యాగుల ద్వారా శ్రీ గంధాన్ని తీసుకొస్తున్న 12 మందిని అదుపులో తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇక్కడి నుంచి చాకచక్యంగా బెంగళూరుకు తీసుకెళ్లి అక్కడ స్టాక్ పాయింట్ గా పెట్టి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు విక్రయించడం జరిగేదని తెలిపారు. దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నట్లు డి ఎఫ్ ఓ వివరించారు.

రూ.34 కోట్ల మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర-పుంగనూరు: మున్సిపల్ చైర్మన్ హలీం భాష అధ్యక్షతన కమిషనర్ మధుసూదన్ రెడ్డి శనివారం రోజున కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అజెండాను ఈ సమావేశం దృష్టికి తేవడం జరిగిందన్నారు సభ్యులంతా ఆమోదం తెలపాలని కోరారు. సభ్యులు రామకృష్ణంరాజు మాట్లాడుతూ అజెండాలో కంపోస్ట్ యార్డ్ చుట్టూ వాల్ నిర్మాణం కొరకు 38 లక్షలు చేర్చడం జరిగిందన్నారు కానీ వాల్ నిర్మాణం కాకుండా పట్టణంలో ఉన్న అత్యవసర సమస్యల పరిష్కారం కోసం ఈ నగదును ఖర్చు చేస్తే బాగుంటుందన్నారు. అంతేగాక చిన్న పాటు చినుకులు రాలగానే పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి వ్యాపార సముదాయాల్లోకి నీళ్లు వెళుతున్నాయి అన్నారు అలా జరగకుండా వెంటనే మురుగునీటి కాలువలను అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. సభ్యురాలు రెడ్డమ్మ మాట్లాడుతూ వార్డు నందు సమస్యలు కౌన్సిలర్ కు తెలిసి ఉంటాయి కాబట్టి కమిషనర్ అజెండా రూపొందించేటప్పుడు మా దృష్టికి తేవాలని మా వార్డుల్లో ఉన్న సమస్యలను అజెండాలో చేర్చాలని కోరడం జరిగింది. సభ్యురాలు రేష్మ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న మెప్మా పూర్తి అవినీతిమయం కావడం జరిగిందని ఎక్కడ చూసినా ఆర్పీలు గ్రూపులకు సంబంధించిన నగదును తన సొంత నగదుగా లక్షల రూపాయలు వాడుకోవడం జరిగిందన్నారు. దీనివలన గ్రూప్ కి సంబంధించిన మహిళలకు రుణాలు రాకుండా పోతున్నాయన్నారు. పై విషయానికి సంబంధించి మెప్మా అధికారులను అడిగితే వారు ఏ విధంగాను స్పందించట్లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. సభ్యులు కొండవీటి నటరాజ మాట్లాడుతూ పట్టణంలోని మూడేప్ప సర్కిల్లో వంక ఆనుకొని ఉన్న బంకులను గతంలో వరద ముప్పు రావడంతో తొలగించడం జరిగిందని కానీ అక్కడున్నవారు మాపై హైకోర్టు నందు కేసులు వేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు పట్టణ ఫైవ్ మాన్ కమిటీకి సంబంధించిన టిడిపి నాయకులు మరల ఆ బంకులను అక్కడే ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. దీనివలన గతంలో ఉన్న వారికి అన్యాయం జరిగిందన్నారు. గతంలో ఉన్న పేదలకు మాత్రమే ఆ బంకులను ఇవ్వాలని అలాగే మున్సిపల్ స్థలము లేదా రెవెన్యూ స్థలమా అనే విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తెలపాలని కోరారు. అనంతరం కమిషనర్ మధుసూదన్ రెడ్డి 2025 నుండి 2026 కుగాను మున్సిపల్ బడ్జెట్‌ను కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టడం జరిగింది. పలువురు సభ్యులు మాట్లాడుతూ గతంలో కన్నా మిన్నగా 34 కోట్ల రూపాయలు మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌ను యధావిధిగా ఈ సంవత్సర కాలంలో ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నామన్నారు. సభ్యులు త్యాగరాజు మాట్లాడుతూ మా వార్డు పరిధిలో నీళ్ల సమస్య అధికంగా ఉందని వాటిని పరిష్కరించాలని కోరుతూ బడ్జెట్‌లో పొందుపరిచిన 34 కోట్ల రూపాయలకు కౌన్సిల్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతున్నామన్నారు. ఆమోదం తెలిపినందుకు చైర్మన్ అలీమ్ భాష, కమిషనర్ మధుసూదన్ రెడ్డి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ సభ్యులు తెలిపిన అన్ని సమస్యలను పరిష్కరించడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రెండు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో కౌన్సిల్‌లో తెలిపిన సమస్యలన్నిటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు లలిత కుమారి, కొండవీటి నాగేంద్ర, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని29 చింతమాకులపల్లి గ్రామపంచాయతీలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. అర్జీదారులు పాల్గొని వాళ్ల భూ సమస్యలను అధికారులతో మాట్లాడి 18 అర్జీలు ఇవ్వడం జరిగింది.. రెవెన్యూ అధికారులు వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో 29ఏ చింతమగులపల్లి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్ని కిషోర్షాజహాన్ భాషా మొగిలి నారెడ్డి అలాగే, షావలి, చిన్న రెడ్డప్ప, సాదిక్, వెంకటరెడ్డి, వెంకటస్వామి, బాబు అన్న, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిఖిత రాజు పుట్టినరోజున వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎం నిఖిత రాజు శనివారం పుట్టినరోజు సందర్భంగా కార్వేటి నగరంలోని వృద్ధాశ్రమంలో నికిత రాజు భర్త ఎం హేమంత రాజు, తండ్రి మురళికృష్ణ, తల్లి జయశ్రీ, తాత మా జిఎంపీపీ రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి ఎం జనార్దన్ రాజు, అవ్వ జయమ్మ ఆధ్వర్యంలో అన్నదానం కేకు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జీడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పరంధాం, జగన్నాథం, మైనారిటీ కార్యదర్శి సంధాని, జి ప్రసాద్, రుక్కు బాబు, పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా పాఠశాలకు జాతీయస్థాయి అవార్డు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: ప్రతిష్టాత్మక ఈ టి టిక్ ఎక్స్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్ 2024లో మదర్ థెరిసా స్కూల్ సివిఎస్‌సి ఉత్తమ అకడమిక్ ఎక్సలెన్స్ స్కూల్ బెస్ట్ ఎమర్జెంట్ స్కూల్ మరియు బెస్ట్ హ్యాపీనెస్ కోషియంట్ స్కూల్ కేటగిరీలలో నామినేట్ అయినందుకు మరియు ఎంపిక చేయబడినందుకు మదర్ థెరీసా పాఠశాల యాజమాన్య హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ హైదరాబాదు హైటెక్ సిటీ నందు జరిగిన 500 జాతీయస్థాయి పాఠశాలలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా పాఠశాల ఈ గౌరవాన్ని దక్కించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విలువలతో కూడిన విద్యా విజ్ఞాన సదుపాయాలను అందించడమే తమ విద్యాసంస్థల ధ్యేయమని దానికోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కరస్పాండెంట్‌కి అభినందనలు తెలియజేశారు.

అలిమేలు మంగాపురంలో బంగారం, నగదు అపహరణ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలుమంగాపురం గ్రామంలో దొంగలు పడ్డారు.ఓ ఇంట్లో బీగాలు పగలగొట్టి నాలుగుసవర్ల బంగారం, 55 వేల రూపాయలు నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకున్నట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఏఎం పురం గ్రామంలో వెంకటముని కుటుంబం నివసిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం సతీమణితో పాటు వెంకటముని ఇంటికి బీగాలు వేసి సొంత పనులు నిమిత్తం కేవిబి పురం మండలం వేములపూడికి గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 11 గంట సమయానికి ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పటికే తలుపుకు బీగాలు తెరిచిఉన్నాయి. ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువా కూడా తెరచి ఉన్నాయి. అందులో దాచి ఉంచిన నాలుగు సవర్ల బంగారం, 55 వేల రూపాయల నగదు, 100 గ్రాముల వెండి గొలుసులు మాయమయ్యాయి. దీంతో దొంగతనం జరిగిందని గుర్తించి సమాచారాన్ని పోలీసులు అందించారు. ఇంట్లో లేని సమయంలో దుండగులు బుధవారం రాత్రి ఇంట్లోనికి ప్రవేశించి బీరువాను పగలగొట్టి బంగారు ఆభరణాలను, నగదును దోచుకెళ్ళినట్టు బాధితుడు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగిందని బాధితులు మునికృష్ణయ్య చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు స్థానిక ఎస్సై రామస్వామి స్పష్టం చేశారు. కాగా ఊర్లోని కొందరు దుండగులే ఈ దొంగతనానికి పాల్పడి ఉండొచ్చునన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా మొబైల్ కూడా కనిపించకపోవడంతో దీనిపై లోతైన దర్యాప్తు పోలీసులు చేపడితే ఈ కేసును సులువుగా చేదించవచ్చునని స్థానికులు పలువురు అభిప్రాయపడుతున్నారు.

'గణతంత్ర' వేడుకలకు శ్రీకాళహస్తి విద్యార్థి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దేశ రాజధాని న్యూఢిల్లీలో వచ్చే నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ విద్యా ప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న టి.గిల్ క్రిస్ట్ ఎంపికయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే గణతంత్ర దినోత్సవ వేడుకులకు ఎంపికైన గిల్ క్రిస్ట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నరసింహవర్మ, ఎన్ సీసీ ఆఫీసరు డాక్టర్ సి.బాపనయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గంగారామ్, ఫిజికల్ డైరెక్టరు డాక్టర్ పి. సత్యనారాయణరెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటరు కె.సాయివెంకటేష్, జేకేసీ ఎఫ్టీఎం గిరిజ, అధ్యాపక బృందం అభినందించారు.

హిందీ పరీక్షల్లో ఊరందూరు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హిందీ ప్రచార సభ హైదరాబాదు వారు నిర్వహించిన నాగరీ బోధ్, ప్రవేశ, ప్రథమ, మధ్యమ, ఉత్తమ పరీక్షల్లో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో ఊరందూరు విద్యార్థులు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సంపాదించారు. 32 మంది హాజరైన ఈ పరీక్షలో అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుల య్యారు. ఉత్తమ పరీక్షలో 90 మార్కులతో 9వ తరగతి విద్యార్థులైన చరణ్ కుమార్, శరణ్య, జ్యోతి జిల్లాస్థాయిలో ద్వితీయ ర్యాంకును సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయులు మల్లికార్జున, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపా ధ్యాయురాలు రాజకుమారి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూనాటి సురేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మనపురం గోల్డ్ లోన్ కార్యాలయం ఎదుట బాధితులు నిరసన

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని బీడీ కాలనీకి చెందిన లేట్ దస్తగిరి కుమారుడు అజమతుల్లా (37) జీవనాధారం కొరకు 18 లక్షల రూపాయలు వెచ్చించి ఒక జెసిబిని కొనుక్కోవడం జరిగింది. కానీ మొత్తం నగదు చెల్లించలేక రూ.4 లక్షలు తన సొంత నగదును చెల్లించి అలాగే మనపురం గోల్డ్ లోన్ నుండి వాహన ఫైనాన్స్ కింద రూ.14 లక్షలు రుణం తీసుకొని గత ఏడు నెలలుగా చెల్లిస్తూ రాగా కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో నెల నెలా చెల్లించే రుణం చెల్లించకపోవడంతో మనపురం గోల్డ్ లోన్ వారు అజముతుల్లా జెసిబిని తీసుకుని వెళ్లిపోవడం జరిగింది. కుటుంబమంతా ఎంత మొత్తుకున్న వినకుండా జెసిబిని లాక్కోవడంతో తీవ్ర మనస్తాపం చెంది గుండెపోటుతో అజమతుల్లా హఠాన్మరణం చెందాడు. దీనితో కుటుంబ సభ్యులు టిడిపి పట్టణ ఫైవ్ మాన్ కమిటీ మెంబర్ సయ్యద్ సుహేల్ భాషను సంప్రదించగా ఆయన ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కుటుంబ సభ్యులు శనివారం మనపురం గోల్డ్ లోన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అజమతుల్లా మరణానికి కారణమైన మనపురం గోల్డ్ లోన్ మేనేజర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని రుణం మొత్తం మాఫీ చేయాలని నినాదాలు చేయడం జరిగింది. స్థానిక పోలీసులు కల్పించుకొని విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సద్దాం హుస్సేన్, నదీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో లక్కమనేని మధు 'రికార్డు'

ఏడు రోజుల్లోనే 1000 సభ్యత్వాలు పూర్తి...!

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి పట్టణం వెలంపాళెంకు చెందిన టిడిపి నేత లక్కమనేని మధు రికార్డు సృష్టించారు. వారం రోజుల వ్యవధిలోనే ఆయన వెయ్యికి పైగా సభ్యత్వాలు నమోదు చేయించారు. ఇటీవల ఆయన రూ.లక్ష చెల్లించి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చేతుల మీదుగా టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఆ తరువాత తన పరిధిలో గల వార్డుల్లో తన అనుచరులతో కలిసి ముమ్మరంగా తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయిస్తున్నారు. తాను చేయించిన సభ్యత్వాలు వెయ్యి దాటడంతో శనివారం సాయంత్రం లక్కమనేని మధు తన కార్యాలయం వద్ద అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు. ఈ కేక్ ను టీడీపీ అభిమానులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా లక్కమనేని మధు మాట్లాడుతూ... శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించాలన్నదే తన ఆశయమన్నారు. టీడీపీలో సభ్యత్వ నమోదు తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. టీడీపీలో సభ్యత్వం ఉన్న వారికి రూ.5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని లక్కమనేని మధు కోరారు. ప్రతి ఒక్కరూ టీడీపీలో సభ్యత్వం తీసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తన చివరి శ్వాస వరకు టీడీపీ శ్రేణుల శ్రేయస్సుకు పని చేస్తానని లక్కమనేని మధు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు, టిడిపి నాయకులు మదన్మోహన్ నాయుడు, 17వ వార్డు టిడిపి మైనార్టీ నాయకులు సాజిద్, టిడిపి యువ నాయకులు సాలపాక్షి నవీన్, సోము, సుధాకర్, చరణ్, పవన్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, వంశి, గిరి, ప్రమోద్, భార్గవ్, పురుషోత్తం, అజయ్, హర్షద్, పట్టణంలోని పలు వార్డులకు చెందిన టిడిపి యువత, తదితరులు పాల్గొన్నారు.

ఓలేటి దేవరాజులు నాయుడుకు ఎమ్మెల్యే నాని నివాళి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం కాశిపెంట్ల పంచాయితీ కాశిపెంట్ల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఓలేటి దేవరాజులు నాయుడు మృతి చెందిన విషయం స్థానిక నాయ కుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి ఓలేటి దేవరాజులు నాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, ఎజి పల్లి బాల, గాలి సతీష్, సతీష్ నాయుడు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు రతన్ టాటా పురస్కారం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి మండలంలోని మహాప్రస్థానం ట్రస్ట్ వారు రతన్ టాటా ఉత్తమ సేవా అవార్డులను అందజేశారు. శనివారం రతన్ టాటా జయంతి సందర్భంగా దావల చెరువు గ్రామపంచాయతీ పత్తిపాటి వారి పల్లె కి చెందిన మహాప్రస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాకాల మండలంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి రటన్ టాటా ఉత్తమ సేవ అవార్డులను ప్రధానం చేశారు.రతన్ టాటా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. అనంతరం అంకితభావంతో వివిధ శాఖల్లో పనిచేస్తున్న వారిని సన్మానించి అవార్డులను ప్రధానం చేశారు. మీడియా రంగంలో 99టివి రిపోర్టర్ ప్రతాప్ రెడ్డిని శాలువా కప్పి, రతన్ టాటా ఉత్తమ సేవా అవార్డు షీల్డ్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా రంగం మరియు ఉత్పత్తి రంగంలో రతన్ టాటా నిర్వహించిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని, తన సంపాదనలో 65 శాతం ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు కేటాయించిన కలియుగ దాన కర్ణుడు రతన్ టాటా అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా మహాప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజా సేవలు అందించిన వారికి రతన్ టాటా ఉత్తమ సేవ అవార్డ్స్ ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాబ్జి మహాప్రస్థానం ట్రస్ట్ సభ్యులు లక్ష్మీపతి, కోటీశ్వర నాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై వైసిపి ధర్నా హాస్యాస్పదం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం కుమార్

విశాలాంధ్ర-గూడూరు: వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో 2019 నుండి 2024 వరకు నడిచిన వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై లక్షల కోట్ల రూపాయలు భారం వేయడంతోపాటు విద్యుత్ సంస్థను నష్టాల్లోకి తీసుకువెళ్లిన ఘనత వైసీపీ ది అయితే తామేదో విద్యుత్ చార్జీలు పెంచామని గగ్గోలు పెడుతూ వైసీపీ నాయకులు ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఎద్దేవా చేశారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతూ విద్యుత్ చార్జీలు చారని అసత్య ప్రచారాలు చేస్తూ వైసిపి నాయకులు ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసు కాబట్టి వైసిపి నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు ప్రజల నుండి స్పందన రాలేదని గూడూరు వైసిపి నాయకులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఎవరూ పాల్గొనక పోవడం ఉదాహరణగా పేర్కొన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 20వేల మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో రైతులకు మరియు కొంతమంది బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్యుత్ వైసిపి ప్రభుత్వం ఇవ్వగలిగిందని గుర్తు చేశారు. జల జీవన్ మిషన్ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిధిలో 20 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆరోపించారు అదేవిధంగా వాకాడు మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులలో అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లేందుకు మొహం చల్లడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజంలో ప్రతి మహిళ చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదులు తెలిపారు. శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా కేవీపీ పురం మండలం ఎంపీడీవో కార్యాలయంలోని వెలుగు కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే స్త్రీలపై వివక్ష, అఘాయిత్యాలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలకు భావవ్యక్తీ కరణ స్వేచ్ఛ నిచ్చి అండగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు దిశా యాప్ కలిగి ఉండాలని తెలిపారు. మహిళలపై భౌతిక, మానసిక హింసకు సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలే కారణమన్నారు. లింగ వివక్షత పై సమాజంలో సమూల మార్పు వచ్చేందుకు కృషి చేయాలి అన్నారు. అలాగే చిన్నప్పటినుండే ఇంట్లోనే మగ ఆడపిల్లలపై వ్యత్యాసం చూపడం మానుకోవాలని తెలిపారు. అలాగే మహిళలకు సమానమైన పని- సమానమైన వేతనం ఇవ్వాలని తెలిపారు. చిన్న పిల్లలు, మహిళల అక్రమ రవాణా ఎక్కువగా ఉండటం వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మరిన్ని సందేహాలు ఉంటే 15100 ఈ నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవాలన్నారు. న్యాయవాదులు కేవీపీ పురం ఎంపీడీవో చేతుల మీదుగా మహిళలకు పెన్ను, పుస్తకం, బ్యాగు తదితరాలను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీరామ్, దేవి అరుణ్, ఏపిఎం చంద్రకళ, కెవిపి పురం ఎంపీడీవో రాధా, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సభలలో తులసినాథం నాయుడు

విశాలాంధ్ర-గంగవరం: విజయవాడలో జరుగుచున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా రక్షణ గురించి పలువురికి వినతిపత్రం అందించారు. అందులో భాగంగా ప్రముఖ ప్రజా కళాకారుడు గోరటి వెంకన్న కు, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేపడుతున్న కార్యక్రమాలు నివేదికను, నీతి పద్యాలు పుస్తకాలు అందించారు.

కార్వేటి నగరంలో హైందవ శంఖారావ జన జాగరణ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలో జనవరి 5వ తేదీన జరగబోవు హైందవ శంఖారావం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని హైందవ సంక రావా జన జాగరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఖండ కన్వీనర్ రోశయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రాజు, మనోహర్ రెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ ప్రచారక్ కృష్ణయ్య, మాజీ మండల బిజెపి అధ్యక్షులు రాజశేఖర్, మండల బిజెపి అధ్యక్షులు కుమార్ రాజు, సొంతన వర్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లె పాఠశాల ఆవరణములో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమము మండల విద్యాశాఖ అధికారిని గౌరవనీయులు తిరుమలమ్మ మేడం మరియు కేశవరెడ్డి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.రామకృష్ణ సార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేశవ రెడ్డిప్రసంగిస్తూ విద్యార్థులు నూతన వరవడిని సృష్టిస్తూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. నేటి విద్యార్థుల హృదయాంతరంగంలో నిరంతరం జ్వలించే చైతన్యమే జాతి పురోభివృద్ధికి ప్రతీక అని ప్రతి ఒక్క విద్యార్థి మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని తిరుమలమ్మ మేడం ఆకాంక్షించారు. ఈ ప్రదర్శన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సుదర్శన్ కుమార్ విజయలక్ష్మి మేడం వ్యవహరించారు. ప్రథమ విజేత సి.ధనుష్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగితి ద్వితీయ విజేత పూజ శ్రీ మరియు శరణ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారాల తృతీయ విజేత ఫాసుల్లా ఎంపీ యుపిఎస్ కోటూరు విజేతలగా నిలిచారు. వీరికి బహుమతులను ప్రధానం చేశారు ఇందులో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 30వ తేదీ చిత్తూరు జిల్లాలో జరిగే జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు రఘు మరియు లావణ్య ఉపాధ్యాయులు ఆనంద్ సుబ్రహ్మణ్యం ఉమా శంకర్ రెడ్డి ప్రతిమ శివప్రసాద్ పూర్ణిమ జగన్మోహన్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి ఈశ్వర్ శ్రీనివాసన్ పరిమళ కవిత పాల్గొన్నారు.

విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది జగనే

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జిల్లా టిడిపి అధ్యక్షులు రాజన్, టిడిపి ఎమ్మెల్యేలు నాని, మురళీమోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబులు ఆరోపించారు. శనివారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 19 వేల కోట్ల రూపాయలు నష్టానికి వైయస్ జగన్ చేతకాని పాల నేనని దుయ్యబట్టారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తుందని వైసిపి నాయకులు రోడ్లపై ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉన్నారు. వైసీపీ పాలనలో విద్యుత్ చార్జీలు పెంపు జరిగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సోలార్ ప్లాంట్లపై దాడి చట్ట విరుద్ధంగా పిపిఎల్ రద్దు చేయడం కారణంగా 7వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కోల్పోయినందుకు కారణమైన జగన్ ఇంటి ముందు వైసీపీ నాయకులు ధర్నా చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 200 యూనిట్ల కంటే తక్కువ వాడుతున్న పేదలకు ఎటువంటి చార్జీలు పెంపు చేయలేదని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శమని తెలిపారు. వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రజలను తప్పుదారి పట్టించే కార్యక్రమాలను వైసీపీ చేపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు సురేంద్ర కుమార్, కోదండ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బ్లూమింగ్ బడ్స్‌లో ఘనంగా మాథ్స్ ఎక్స్పో-2024

విశాలాంధ్ర-చంద్రగిరి: స్థానిక బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో మాథ్స్ ఎక్స్పోను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులు అందరు తమ తమ ఆలోచన సరళిలో మాథ్స్ పైన ఉన్న మక్కువకు తమ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను మేలవించి 200 పైగా వివిద రకాల నమూనాలను,100కు పైగా చిత్రపఠాలను పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ బి.హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గణితం అనేది ప్రతి వ్యక్తి దినచర్యలో ఒక భాగమని ఉదయం లేచినప్పటినుండి రాత్రి పడుకోనే వరకు గణితం లేకుండా ఏది జరగదని ప్రతి విషయంలోను గణితం పైన ఆధారపడ వలసినదేనని తెలిపారు. ఈ ప్రపంచమే ఒక అంకెల ప్రపంచం అని ఆనాటి ఆర్య బట్ట నుండి ఈ నాటి శ్రీనివాస రామానుజన్ వరకు భారతీయ గణిత శాస్త్రాన్ని ప్రపంచానికి చాటారని, అలాంటి గణిత శాస్త్రలు ఇప్పుడు ఇక్కడ ఉన్న విద్యార్థులలో చూస్తున్నానని పెర్కొన్నారు. మా విద్యార్థులకు సహకరించి ఈ కార్యక్రంలో పరోక్ష భాగస్తులైన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జె.వి.వి ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఓం సాయిరాం చారిటీస్ వృద్ధుల ఆశ్రమము నందు యూఎస్ఏ లో నివసిస్తున్న జే.వి.వి. గౌరవ అధ్యక్షులు పురుషోత్తమరావు అల్లుడు వి.నరేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల ఆశ్రమం నందు భోజనాలు ఏర్పాటు చేయడమైనది. అనంతరం గౌరవాధ్య క్షులు పురుషోత్తమరావు మాట్లాడుతూ మా అల్లుడు అమెరికా లో ఉంటూ అక్కడ పుట్టినరోజు జరుపుకున్నా గానీ మేము ఇక్కడ నివసిస్తూ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని మా అల్లుడు ఎప్పుడూ ప్రజలకు సహాయం చేస్తూ మంచి స్థాయిలో ఉండాలని ఆశిస్తున్నానని చెప్పారు. జె.వి.వి. ద్వారా కార్యక్రమం చేయటం మాకు ఎంతో సంతోషం గా ఉందని తెలిపారు. వృద్ధులందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, విశాలాక్షి, రాధమ్మ, గుర్రం విజయబాబు, ప్రభాకర్, సుబ్బారావు, ఇబ్రహీం, శ్రీనివాసులు, ఆశ్రమం కార్యనిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి నేదురుమల్లి పరామర్శ

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజవర్గంలోని వెంకటగిరి మున్సిపాలిటీ లో 17 వార్డు కౌన్సిలర్ పూజారి లక్ష్మి భర్త శ్రీనివాసులు అనారోగ్యం నుండి కోలుకొని వారి ఇంటికి విచ్చేశారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న.. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, రామ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వైయస్సార్సీపి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్య పడొద్దు అని భరోసా ఇచ్చారు. వారి వెంట వార్డ్ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించుకోండి

విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: భూ సమస్యల పరిష్కరించుకోవాలని సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య పేర్కొన్నారు. మండలంలో వెస్ట్ వరత్తూరు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సు లో భూ సమస్యల పై వినతి పత్రాలు ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ నల్లయ్య మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి, 22ఎ, ఫ్రీ హోల్డ్, భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులను సర్కార్ స్వీకరించనుంది. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయి, భూసమస్యల పరిష్కారానికి ఎలాంటి రుసుము స్వీకరించబడదన్నారు. కూటమి ప్రభుత్వం తలాంపులు తేకూడదన్నారు అక్రమణల్లో భూములు కోల్పోయిన బాధితులకు సర్కార్ అండగా ఉంటూ న్యాయం చేస్తోందన్న భరోసా కలిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే రాజ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకుడు కన్నయ్య నాయుడు, ముని చంద్రారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన కృషిలో గెలుపోటములు సర్వసాధారణం

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని టేలర్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కుప్పం ఆర్డీవో కే.శ్రీనివాసులు రాజు, టేలర్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ, తన అనుభవాలు,ఆలోచనలను విద్యార్థులకు తెలియజేస్తూ లక్ష్యసాధన కొరకు కృషి చేయాలని గెలుపోటములు సర్వసాధారణమని, పట్టుదల కృషితో ఏదైనా సాధ్యమేనని అన్నారు. డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ సైక్లింగ్? చేస్తే పర్యావరణానికే కాదు.. ఆరోగ్యానికీ మంచిది,ఎన్నో సూచనలు,మెలుకువలు విద్యార్థులకు బోధించారు. అనంతరం సైకిల్ రేసు నందు గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, టేలర్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు దయానిధి, సుదర్శన్, హఫీజ్, రూబీ,ప్రమోద్ కుమార్, ధౌసిఫ్, నాగార్జున మహమ్మద్ అహ్మద్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో గంటలోపే పాస్ బుక్ మంజూరు

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో దీర్ఘకాలంగా పాస్ పుస్తకానికి ప్రయత్నిస్తున్న రైతుకు అక్కడిక్కడే పాసు పుస్తకం తాసిల్దార్ మంజూరు చేశారు. యర్రావారిపాళ్యం రెవెన్యూ గ్రామంకు చెందిన పుల్లూరి నాగరాజు నాయుడు గ్రామంలో తనుకున్న భూమిని పాస్ బుక్ విన్నతి పత్రం అందించారు. ఈ క్రమంలో శనివారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతు నాగరాజు నాయుడు తన సమస్యను స్థానిక తాసిల్దార్ పరమేశ్వర స్వామికి ఆధారాలతో సహా విన్నపించారు ఆధారాలను పరిశీలించిన తాసిల్దార్ పరమేశ్వర స్వామి వెంటనే పాస్ బుక్ మంజూరు చేస్తూ వెంటనే ఆన్లైన్లో భూమి వివరాలను నమోదు చేశారు. దీంతో నాగరాజు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

చార్టెడ్ అకౌంటెంట్ జాబితాలో మరో ఇద్దరు పలమనేరు సిఏలు

విశాలాంధ్ర-పలమనేరు: శుక్రవారం ఐసిఏఐ విడుదల చేసిన చార్టెడ్ అకౌంటెంట్ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో పలమనేరుకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.పలమనేరుకు చెందిన రిషబ్ ఓస్వాల్ మొదటి ర్యాంకు సాధించగా శశి శ్రీనివాస్ సీఏ ఫైనల్ లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యాడు. చిన్ననాటి నుంచి వీరిద్దరూ క్లాస్మేట్స్ మరియు ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు.. ఈ మాస్ హై స్కూల్లో విద్యను అభ్యసించారు.చిన్న నాటి నుండి ఇద్దరు చదువులో చురుగ్గా ఉండేవారు. ఐ సి ఎస్ సి బోర్డు పదవ తరగతిలో 97 శాతం, 96 శాతంతో ఈమాస్ స్కూల్లో రికార్డు సృష్టించారు.ఇక ఇంటర్మీడియట్ నుండి సీఏ వరకు గుంటూరు మాస్టర్ మైండ్స్‌లో ర్యాంకుల పరంపర కొనసాగిస్తూనే వచ్చారు. సిఏ ఫౌండేషన్ లో, ఆల్ ఇండియా ఒకటి రెండు, సీఎంఎ ఫౌండేషన్‌లో ఆల్ ఇండియా 1, 3 సీఏ ఇంటర్లో ఆల్ ఇండియా 8, 10 సీఎంఏ ఇంటర్లో ఆల్ ఇండియా 1.3 ర్యాంకులు సాధిస్తూ...పలమనేరు ఖ్యాతిని దేశస్థాయిలో తీసుకుని వెళ్లి, కలకత్తాలో, ఇద్దరికీ రెండుసార్లు ఆ రాష్ట్ర గవర్నర్ చేత సన్మానం చేయించుకున్నారు.అదే ఒరవడిని కొనసాగిస్తూ.... సీఏ ఫైనల్ లో కూడా ప్రథమ ర్యాంకును రిషబ్ సాధించడం పట్ల ప్రజలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.సిఏ పాస్ కావడమే చాలా కష్టమని, అటువంటిది ఫైనల్ లో ఇద్దరు పాస్ కావడం పలమనేర్కే గర్వకారణమని, ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఇద్దరూ వరల్డ్ బిగ్ ఫోర్ కంపెనీ కేపిఎంజిలో ఇంటర్న్ పూర్తి చేశారు. ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు రాజేష్ ఓస్వాల్, భగీరధి లక్ష్మీపతి వ్యాపారస్తులు కావడం గమనార్హం.

చిట్టేడు రెవెన్యూ సదస్సులో 48 అర్జీలు

విశాలాంధ్ర-కోట: కోట మండలం చిట్టేడు గ్రామంలో శనివారం మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్,సీనియర్ టిడిపి నాయకులు యాకసిరి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సులో నలభైఎనిమిది అర్జీలు వచ్చినట్లు తాహసిల్దార్ జయజయరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రెవెన్యూ సమస్యలకు చక్కని పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను మీ పంచాయతీలలోనే ఏర్పాటు చేసిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మధులత, సర్వేయర్ గోపిరెడ్డి, వీఆర్వో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన వైసిపి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-వెంకటగిరి: త్వరలో నిరసన ర్యాలీ లిరాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు శుక్రవారం వెంకటగిరి నియోజవర్గంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసం నుండి నాయకులతో కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి పాల కేంద్రం వద్ద ఉన్న సబ్ స్టేషన్ వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ప్లే కార్డ్స్ తో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం సమర్పించి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీల భాగంగా ఎస్సీలకు ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు 40 శాతం ఓట్లు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై తమ అభిమానాన్ని చాటుకున్నారని 60 శాతం ఓట్లు వేసి ఓటింగ్ ప్రభుత్వాన్ని గెలిపించినందుకు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు విద్యుత్ అధికారులకు మెమొరాండం అందించడం జరిగిందని ప్రతి రంగంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఈ ఆందోళనలు చేస్తున్నామని తెలిపారు ప్రజలు మనసు తెలుసుకున్న వ్యక్తిగా ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం పోరాడాలని జగన్మోహన్ రెడ్డి నిర్ణయించినట్లు తెలిపారు మాయ మాటలు చెప్పడంలో చంద్రబాబు నాయుడు గిట్టని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు మరల ఓటు వేసి మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని రైతులకు ఇచ్చిన హామీలను కానీ పిల్లలకిస్తామన్న అమ్మ ఒడికాని నిరుద్యోగ భృతి గాని 18 సంవత్సరాలు దాటిన మహిళలకు ఒక్కొక్క బ్యాంకు ఖాతాలో 1500 రూపాయలు నేలవేల ఇస్తామన్న హామీని గాని ఒక్కటి కూడా కోటను ప్రభుత్వం నేటికీ నెరవేర్చలేదని అసలు కే ఎసరు వచ్చిందని ప్రజలు ఆందోళన లో ఉన్నారని, విద్యుత్ చార్జీలపై ప్రజలు పడుతున్న బాధలకు నిరసనగా జనంలో చైతన్యము కోసం రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలో నిర్వహించామని తెలిపారు గతంలో ఐదు సంవత్సరాలు చంద్రబాబు చేసిన పనులు నచ్చక ప్రజలు తిరస్కరించాలని ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని నాలుగు నెలల్లోనే ఓటమి ప్రభుత్వంపై ప్రజల్లో తిరస్కరణ గురైందని వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి భంగపాటు తప్పదని హెచ్చరించారు.

రాష్ట్రంలో ఓ వింత చోటు చేసుకుంది

విశాలాంధ్ర-కుప్పం: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెదేపా కుప్పం కార్యాలయం లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వైసీపీ చేసిన కరెంటు పోరుబాట పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో ఓ వింత చోటు చేసుకుంది అని, మీరే విద్యుత్ చార్జలు పెంచి నష్టాల్లోకి తీసుకెళ్లి మీరే ర్యాలీ లు చేయడం ఏంటని ఎద్దేవా చేశారు. 2014 లో లోటు బడ్జెట్ తో రాష్ట్రం విడిపోయినపుడు తెదేపా ప్రభుత్వం లోకి వచ్చింది. దిగిపోయే సమయానికి 22 వేల మెగా వాట్ల పవర్, మిగులు బడ్జెట్ తో వైసీపీ చేపట్టింది అన్నారు. వైసీపీ మంత్రి పెదిరెడ్డి, జగన్ ఎన్ని సార్లు పెంచారో కరెంటు బిల్లులు ప్రజలకు తెలుసు అన్నారు. రాష్ట్రానికి ఎంత నష్టం జరిగింది గత ప్రభుత్వం లో అన్నది ప్రస్తుత మా ప్రభుత్వం శ్వేతపత్రం ను రిలీస్ చేసింది. వాటిపై చర్చకు సవాల్ విసిరితే వైసీపీ నేతలు చర్చకు ఎవరూ ముందుకు రాలేదు, వాళ్ళ హయాం లో చేసిన అప్పులే కోట్లు చెల్లించాం మేము.లక్ష 29 వేల కోట్లు భారం ఇవాళ గత ప్రభుత్వ తప్పిదాల వలన జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజల కొరకు రెస్కో ఏర్పాటు చేసారు. గతం లో మా ప్రభుత్వంలో చంద్రబాబు హయాంలో రెస్కో ను లాబాల బాటలో నడిపించారు. పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేసారు. అర్హత లేని వ్యక్తులకు అందలం ఎక్కిస్తే ఏ విదంగా నిధులు దుర్వినియోగం ప్రజలు వైసీపీ ప్రభుత్వమ్ లో ప్రజలు చూసారు అని, అర్హత లేని వ్యక్తులు ను 110 పైగా ఉద్యోగాలు ఇచ్చారు. వారి కి అవసరం అయిన వారికీ లక్షల్లో విద్యుత్ బకాయిలు మాఫీ చేసారు.లాస్ లోకి రెస్కో ను తీసుకెళ్ళింది వైసీపీ, రెన్యువల్ చేయకుండా, రిటైర్డ్ ఎండీ లు పదవులు చేపట్టి కోర్టు ఆర్డర్ లతో కోట్లు కొళ్లగొట్టారు అన్నారు. భరత్ కు ఆనాడు మీ పార్టీ రెస్కో లో అన్ని చేస్తుంటే ఎం చేసారు మీరు అని సూటిగా ప్రశ్న, రెస్కో పై మేము చర్చకు సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రజలే మీకు బుద్ది చెబుతారు అని తెలుపుతున్నాము అన్నారు. కార్యక్రమంలో మనోహర్, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని అధిగమించడంపై అవగాహన

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులో సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాలలో విద్యార్థులు మరియు అధ్యా పకులకు ధ్యానంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి మరియు రీసోర్స్ ఫర్మన్‌గా తిరుపతి స్విమ్స్ వైద్య కళాశాల ప్రొఫెసర్ దేవనజాక్షమ్మ విచ్చేసి ప్రసంగించినారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవతూ గుండె సంబంధిత వ్యాధితో మరణిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రజలు ఎక్కువగా గుండె జబ్బుల గులవతూ ప్రపంచంలోనే అత్యధికంగా అంటే చనిపోయే ప్రతిముగ్గురికి ఒక్కరో గుండెజబ్బుతో మరణిస్తున్నారని తెలిపారు. దీనిని అధిగమించాలంటే ధ్యానం మెడిటేషన్ చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 24వతేదిని ప్రపంచమెడిటేషన్‌గా గుర్తించారని, ప్రతిఒక్క రోజులో అరగంట పాటు ధ్యానం చేస్తే మానసిక ఒత్తిడిని అధిగమాజి ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. తిరుపతిలో హార్ట్ ఫుల్నెస సంస్థతో సంబంధించిన కొలశేఖరన్ పుష్పలత సంధ్యారాణి, హరిబా ధ్యానం ఎలా చేయాలో సూచనలిస్తూ ధ్యానం (మెడిటేషన్) ప్రాక్టీసు చేయించారన.ప్రిన్స్ పాల్ చంద్రశేఖరరెడ్డి మాట్లాడతో ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల మానసికంగా ఎదుగుతారని తద్వార మెదడు చాలా బరిగ్గా పని చేయడంవల్ల మంచి ఫలితాలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ బాద్రశేఖరెడ్డి, ఇవి నాధన రాజు డాక్టర్ వనక్షము హరి బృందం విద్యార్థలు అధ్యా ప్రమాణాలు, హెచబడిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ దద్దరిల్లిన పుత్తూరు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలంటే మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్కే రోజా నేతృత్వంలో శుక్రవారం ఉదయం పుత్తూరులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు స్థానిక ఆరేటమ్మ ఆలయం వద్ద నుంచి గేట్ పుత్తూరులో నుంచి ఏపీ ఎస్ పిడీసీఎల్ ఈ ఈ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే రోజా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు పెంచమని వీలైతే తగ్గిస్తామని అంతకు మించి ప్రజలు వద్దే విద్యుత్తు కొనుగోలు చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోనే రూపాయి 15.500 కోట్ల భారాన్ని ప్రజలపై మోతారని ఆరోపించారు దీనిని పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు నీకు డిప్యూటీ సీఎం గా పదవి ఇచ్చినందుకు మాట్లాడం లేదా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు విద్యుత్ చార్జీలు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారని ఉచిత ఇసుక అంటూ రెండింతల రెట్లు పెరిగాయని నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దుయ్యబట్టారు వీధి వీధికి మద్యం షాపులు తెరిచి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కేవలం ఆరు నెలల్లో లక్ష కోట్లు రూపాయలు అప్పులు చేసిన నారా చంద్రబాబు నాయుడు కు చార్జీలు ధరలు పెంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు సూపర్ సిక్స్ అమ్ములు చేయనప్పుడు ఆ లక్ష కోట్లు రూపాయలు ఏమయ్యాయి ప్రశ్నించారు చంద్రబాబు లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ బాబు సెల్ఫీలు పైట్లు వేసుకొని ప్రజలు సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు నేడు ప్రజలు సమస్యలపై పోరాటం చేసేందుకు వైఎస్ఆర్సిపి శ్రేణులు కదిలితే పోలీసులు

బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు సమస్యలపై పోరాటం చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రధానంగా ప్రతిపక్షానికి ఉందని స్పష్టం చేశారు మేము పోరాటం చేయకూడదు అనుకుంటే పెంచిన విద్యుత్తు చార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వాయిదా వేయడం కాదు రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలాగే విద్యుత్తు చార్జీలను వెనక్కి తీసుకున్నంత వరకు ఈ పోరాటాలు ఆగదని హెచ్చరించారు వైఎస్ఆర్ సిపి శ్రేణులపై పోలీసులు తప్పుడు కేసులు పెడితే ఊరుకోమని ప్రైవేట్ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ ఇప్పిస్తామని హెచ్చరించారు అనంతరం ఏపీ ఎస్పీడీసీఎల్ ఈ ఈ కార్యాలయంలోని అధికారికి పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో నగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలు ఎంపీపీలు వైస్ ఎంపీపీ లో జడ్పీటీసీలు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు పుత్తూరు నగిరి మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు తదితరులు భారీగా పాల్గొన్నారు.

స్కూల్ టైంలో విద్యార్థుల చేత పనులు

విశాలాంధ్ర-ఓజిలి: విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి పనిచేసి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు పెట్టుకుంటూ తమ పిల్లను ఉన్నతమైన విద్యా బోధన చేయించి మంచి జీవితాన్ని ఇవ్వాలని కలలు కంటూ పాఠశాలలకు పంపిస్తుంటారు. అయితే వారి ఆశలు నిరాశలు అయ్యే విధంగా కొందరు ఉపాధ్యాయులు ఆర్మీనుపాడు హైస్కూల్లో ప్రవర్తిస్తున్నారు. వివరాలు కెళ్తే ఆర్మీనిపాడు పాఠశాలలో శనివారం తరగతులు జరుగుతున్న సమయంలో ఉపాధ్యాయుడు విద్యా బోధన నేర్పించాల్సింది పోయి విద్యార్థుల చేత చెట్లకు నరికిన కొమ్మలను పాత స్కూలు రూమ్‌లో వేయించడం జరిగినది. రూము శిధిలావస్థకు చేరుకొని విష సర్పాలు సంచరించే విధంగా కనిపిస్తున్నది, ఇలాంటి పనులు విద్యార్థుల చేత చేయించడం వలన క్లాసులకు గైరు హాజరు కావడంమే కాకుండా విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నది. ఇలాంటి పనులు విద్యార్థుల చేత చేయించడం వలన ప్రభుత్వ పాఠశాలలు అంటే చులకనగా కనిపిస్తున్నాయని పలువురు అభిప్రాయం.



ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రతిష్టాత్మకంగా జరపాలి

ఫ్లెమింగో ఫెస్టివల్ తేదీలు మార్పు - జనవరి 17, 18, 19 తేదీలు ఖరారు
నేలపట్టు, సూళ్లూరుపేట, తడ మండలాల్లోని ఆరు చోట్ల ఫెస్టివల్‌కు శ్రీకారం
- గూడూరు సబ్‌కలెక్టర్

విశాలాంధ్ర-దొరవారిసత్రం: అందరి కృషితో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ అన్నారు. శనివారం దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల రక్షిత వన్యకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం సబ్‌కలెక్టర్ నేలపట్టు పక్షుల కేంద్రం, ఈసి కేంద్రం, అతిథి గృహాలు తదితర ప్రాంతాలను పరిశీలించారు. అదే విధంగా సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికితోడు మూడు రోజులు పాటు జరిగే ఫెస్టివల్‌కు వచ్చే వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. గతంలో చేసిన ఫెస్టివల్‌ను దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలను తీసుకోవాలన్నారు. జనవరి 10, 11, 12 తేదీలకు బదులుగా జనవరి 17, 18, 19 తేదీలలో ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో చేసే ఈ ఫ్లెమింగో ఫ్లెస్టివల్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయాలన్నారు. వీరితోపాటు గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దారు శైలకుమారి, ఎంపిడీవో గోవర్ధనా, ఎఫ్ఆర్‌వో సౌజన్య తదితరులు ఉన్నారు.

కియోస్క్ మిషన్లతో సులభతరంగా విరాళాలు

- 50 రోజుల్లో రూ.55 లక్షలు విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1 నుండి రూ.లక్షలోపు విరాళం ఇవ్వదలచిన భక్తుల కోసం సులభతరంగా విరాళం ఇచ్చేందుకు వీలుగా తిరుమలలోని శ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మిషన్లు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్ లైన్ పేమెంట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ మిషన్ల ద్వారా అన్న ప్రసాదం ట్రస్టుకు 50 రోజుల్లో రూ.55 లక్షలు విరాళం అందింది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, ఒంటిమిట్ట కోదండ రామాలయం, బెంగుళూరులో శ్రీవారి ఆలయంలో కూడా ఈ మిషన్లు ప్రారంభించారు. ఈ మూడు ఆలయాల్లో ఈ మిషన్ల ద్వారా 15రోజుల్లో రూ.5 లక్షలు విరాళంగా అందింది. ఈరోజు పేరూరు సమీపంలోని శ్రీ వకుళామాత ఆలయంలో కూడా ఈ కియోస్క్ మిషన్ ను ప్రారంభించారు. మరో వారం రోజుల్లో విజయవాడ, చెన్నై, హైదరాబాద్ లోని శ్రీవారి ఆలయాల్లో కియోస్క్ మిషన్లను భక్తులకు అందుబాటులో తీసుకురానున్నారు. ప్రస్తుతం అన్న ప్రసాదం ట్రస్టుకు మాత్రమే విరాళం ఇచ్చే అవకాశం ఉంది. త్వరలో టీటీడీ ఆలయాల్లోని అన్ని సేవలకు ఈ మిషన్ల ద్వారా నగదు రహిత చెల్లింపు చేసే విధానాన్ని టీటీడీ అందుబాటులోకి తీసుకురానుంది.

మహిళా దొంగలు అరెస్టు - బంగారు నగలు స్వాధీనం

విశాలాంధ్ర -చిత్తూరు : ఆటోలో వెళ్తున్న మహిళను ఏ మార్చి ఆమె వద్ద బ్యాగ్ లో ఉన్న బంగారు నగలను అపహరించిన ముగ్గురు మహిళలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ నెట్టి కంటయ్య తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యాదమరి మండలం ఎర్ర చేను గ్రామానికి చెందిన జ్ఞానమ్మ అనే వృద్ధురాలు ఈనెల 26 తేదీన చిత్తూర్ నగరం రాంనగర్ కాలనీ లోని తన కొడుకు ఇంటికి వచ్చి తిరిగి మధ్యాహ్న ప్రాంతంలో చిత్తూరు టౌన్ దర్గా సర్కిల్ నందు యాదమరి కి వెళ్లే ఆటోను ఎక్కింది. ఈ క్రమంలో కాజూరుసర్కిల్ వద్ద ముగ్గురు మహిళలు ఆటో ఎక్కి ఆమె పక్కన కూర్చున్నారు. ఇంతలో జ్ఞానమును ఏమార్చి ఆమె వద్దన్నా బ్యాగును కత్తిరించి అందులో ఉన్న బంగారు నగలను అపహరించుకొని మార్గమధ్యలో ఆటో దిగి వెళ్లిపోయారు. ఈ క్రమంలో జ్ఞానమ్మ యాదమరి లో ఆటో దిగి డ్రైవర్ కు డబ్బులు ఇవ్వడానికి బ్యాగును చూడగా అందులో ఉన్న పర్సు లేకపోవడంతో వెంటనే చిత్తూరు టూ టౌన్ పోలీసులు ఫిర్యాదు చేశారు. దీనిపై రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాలు ద్వారా నిందితులను అదుపులో తీసుకొని విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది. చోరీకి పాల్పడ్డ చిత్తూరు నగరం మంగసముద్రం హౌసింగ్ కాలనీ చెందిన మేకల దుర్గ, తోట లలిత, గంట లలితాలను అరెస్ట్ చేసి వారి నుంచి చోరీకి సంబంధించి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

హోంమంత్రి అమిత్ షా రాజీనామా కోసం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- వామపక్ష పార్టీ నాయకులు పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకరమైన, ప్రతిష్టకరమైన వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన తిరుపతి నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 10 గంటలకు బైరాగి పట్టడం సిపిఐ కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి సిపిఎం సెక్రటేరియట్ నెంబర్ సుబ్రహ్మణ్యం సుసి పార్టీ జిల్లా నాయకులు హరీష్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసనల్లో నడిచే బిజెపి పార్టీ రాజ్యాంగంపై దాని నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే ఎంతటి దేశం ఉన్నదో పార్లమెంటులో హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలు స్పష్టమైందని అన్నారు. దేశంలో అంబేద్కర్ ను స్మరించడం ఫ్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ ను స్మరించే బదులు దేవుని స్మరిస్తే ఏడు జన్మలు దాకా స్వర్గమన్న దక్కుతాదంటూ అమిత్ షా చేసిన వాక్యాలు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మనువాదం తీసుకురావడంలో కుట్రలో భాగమేనని వాపోయారు. పార్లమెంటులో రిజర్వేషన్లు మీద గెలిచినటు వంటి 160 మంది ఎంపీలు పైగా ఉన్న నోరు మెదకపోవడం అంబే ద్కర్ ను అవమానించడమేనని, ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా నోరు మెదకకపోవడం దారుణం అని అన్నారు. ఎన్నికల టైం లో మాత్రం అంబేద్కర్ ను ఉపయోగించుకొని 125 అడుగుల విగ్రహాలను పెట్టామని చెప్పుకొని ప్రచారానికి వస్తారా తప్ప రాజ్యాంగాన్ని కాపాడు కోసం, అంబేద్కర్ ను ద్వేషిస్తున్న ప్రశ్నించకపోవడం ఈ రాష్ట్రంలో రాజకీయ పార్టీల వంకర బుద్ధి బయటపడిందని దుయ్యబట్టారు. ఈనెల 30వ తేదీన దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే తిరుపతి నగరంలో 30వ తేదీన అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమానికి అత్యధిక మంది రాజ్యాంగాన్ని కాపాడు కోసం ప్రజలం దరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, వేణు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ, ఎండి రవి, ఎం శివ, శ్రీరాములు, కేవైరాజా, కాలయ్య, నాగరాజు , గోవిందస్వామి, రామచంద్రయ్య, సిపిఎం నాయకులు బుజ్జి ,మురళి తదితరులు పాల్గొన్నారు.

తాళం ఎప్పుడు తీస్తారు - జాడ లేని సిబ్బంది

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రైతులకు సహకారం అందించాల్సిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతులకు వెన్నుదన్నుగా ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయం ఎప్పుడు చూసినా మూత పడి ఉంటుంది తాళం ఎప్పుడు తీస్తారు రైతులు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ బ్యాంక్) శనివారం మూతపడింది. రైతులకు పరపతి పెంచాల్సిన ప్రాథమిక వ్యవసాయ సంఘం ఎప్పుడు మూత పడి ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు వాటి సేవలు అంతంత మాత్రం కానీ అందుతున్నాయి ప్రస్తుతం ఉన్న ప్రాథమిక సంఘం ద్వారా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇదివరకే వ్యక్తిగతంగా వ్యవసాయ సభ్యులకు వివిధ సేవలను అందిస్తూ మరియు ఉత్పత్తి వనరులు భూమి, యంత్రాలు, సబ్సిడీ విత్తనాలు, వేరుశెనగ విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తి సహకారం రైతులకు అందించేవారు. సహకార బ్యాంకు నేతృత్వంలో గ్రామస్థాయి సహకార సంఘాలు చిన్న రైతులకు, క్రెడిట్ యాక్సిస్ ను అందిస్తుంది. రైతులు తమ పొలాలకు విత్తనాలు ఎరువులు, మరియు ఇతర ఇన్పుట్లను కొనుగోలు చేయడానికి ఉపయోగించుకునే అవకాశం ఉంది. గ్రామీణ రైతులకు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి దోహదపడే విధంగా గతంలో ఉండేది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆర్థిక, వాణిజ్య,సామాజిక,మరియు పర్యావరణ నిధులను సజావుగా రైతులకు అందించేవారు, ఇవి ఏవి కూడా రైతులకు ఉపయోగపడటం లేదు. ఇక్కడ ఎవరు ఉన్నారు సిబ్బంది ఎవరు అన్నది కూడా రైతులకు తెలియటం లేదు. సహకార బ్యాంకులో అప్పు ఉన్న రైతులకు మాత్రమే నోటీసులు అందిస్తారు. అప్పుడప్పుడు ఆర్థిక అక్షరాస్యత పై జీబుజాత ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారు, ఇవేవీ రైతులకు అందుబాటులో లేవు, ఈ ఏడాది వ్యవసాయం చేసే రైతులకు సహకార బ్యాంకుల ద్వారా ఎలాంటి సహకారం లేకపోవడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు. సంబంధించిన సహకార బ్యాంక్ వారు స్పందించి రైతులకు అందించవలసిన సబ్సిడీ ఎరువులను విత్తనాలను అందించే చోరవతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ప్రభుత్వపాఠశాలల ఆయమ్మలకు జీతాలెక్కడ..?

- పండుగపూట పస్తులు పెడుతున్న ప్రభుత్వం : ఏఐటియుసి తీవ్ర విమర్శ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వ పాఠశాలల ఆయమ్మల కు జీతాలు ఇవ్వలేదంటూ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘ సమావేశం పాలసముద్రం మండల ఎంఈఓ కార్యాలయం ఆవరణంలో కె.తులసి అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల ఆయమ్మ ల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.జయ కుమారి, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎన్.నాగరాజు లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రోగాల బారిన పడకుండా బాత్రూం లను శుభ్రం చేసి పాఠశాల గదులను పరిశుభ్రం చేసే ఆయమ్మ లకు 5 నెలలు వేతనాలు మంజూరు చేయకుండా పస్తులతో పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఆయమ్మ లకు ఇవ్వవలసిన 5 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయవలసిన వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జీవో 108 ప్రకారం 11,500 రూపాయలు చెల్లించాలని, ఆయమ్మ లకు గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, యూనిఫారం, ఫినాయిల్ పిఎఫ్ ఈఎస్ఐ ఆమలు చేయాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని అన్నారు. నిలిపివేసిన వాళ్లని మళ్లీ పనిలోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు కే తులసి, ద్రాక్షయని, మనీ, మంజుల,చిన్న, సుజాత గురవమ్మ, సెల్వి, లత తదితరులు పాల్గొన్నారు.